గురువారం
25-7-2024
# ముందడుగు
దినపత్రిక
సంపుటి: 1, సంచిక: 404 పేజీలు: 4 | ₹6
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD
EPAPER.MUNDADUGU.COM

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం

మిగతా 2లో



## చంద్రుడిపై నీటి ఆనవాళ్లు ఉన్నాయి

మిగతా 2లో



## అత్యధిక పతకాలు సాధించిన దేశాలు

మిగతా 4లో



## విజయ్‌ని చూసి భయపడ్డా!

మిగతా 5లో

# తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం
- ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
- బడ్జెట్‌ను సవరించి నిధులు ఇవ్వాలి
- డిమాండ్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి



ముందడుగు హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్యాయం జరిగిందనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని, బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం డిమాండ్ చేశారు.

### తీర్మానంలోని అంశాలు..

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు పలు దఫాలుగా ప్రధాన మంత్రిని.. కేంద్ర మంత్రులను కలిసి వివిధ విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరటంతో పాటు చట్ట ప్రకారం రావాల్సిన నిధులు, అపరిష్కృతంగా ఉన్న అంశాలపై అనేక సార్లు అభ్యర్థనలు అందించారు. కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా బడ్జెట్‌లో తెలంగాణ పట్ల పూర్తిగా వివక్ష చూపించింది. అందుకే తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర అనుసరించిన తీరుపై ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసనను తెలియజేస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ చర్చల్లోనే కేంద్ర బడ్జెట్‌కు సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవాలి" అని శాసనసభ తీర్మానం చేసింది. ఈ తీర్మానానికి భారాస మద్దతు తెలపగా, భాజపా సభ్యులు వాకౌట్ చేశారు.




# రైతుల సమస్యలు తీర్చే చర్యలు చేపట్టాలి

- డిమాండ్ల పరిష్కారానికి స్వతంత్ర కమిటీ వెయ్యండి
- ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచన

ముందడుగు :
రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. శంభూ సరిహద్దు పరిస్థితులపై హరియాణా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 'రైతుల సమస్యలను తీర్చేందుకు మీరు (కేంద్ర ప్రభుత్వం) కొన్ని చర్యలు చేపట్టాలి. లేదంటే వారు దిల్లీకి ఎందుకు రావాలనుకుంటారు? ఇక్కడి నుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు సరే.. కానీ, మీపై వారికి మిగతా 2లో

## పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా



ముందడుగు బీహార్:
ప్రశ్నపత్రం లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు, ప్రభుత్వ నియామక పోటీ పరీక్షల్లో అవకతవకల్ని నియంత్రించేందుకు బిహార్ అసెంబ్లీలో కీలక బిల్లును బుధవారం ఆమోదించారు. బిహార్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మిగతా 2లో

## టిఫిన్ చేయడానికి డబ్బులు కావాలా..

### గవర్నర్‌ను ఉద్దేశించి మమతా బెనర్జీ వ్యాఖ్యలు



ముందడుగు పశ్చిమబెంగాల్:
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, గవర్నర్ సీవీ ఆనంద బోస్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. కొత్తగా అసెంబ్లీకి హాజరైన ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మిగతా 2లో

ముందడుగు
గురువారం, 25-7-2024, హైదరాబాద్

## రైతుల సమస్యలు తీర్చే
# చర్యలు చేపట్టాలి


(మొదటిపేజీ తరువాయి)

విశ్వాసం లోపించినట్లు కన్పిస్తోంది. స్థానిక సమస్యలను విస్మరించి మీరు స్వప్రయోజనాల గురించి మాత్రమే చర్చిస్తున్నారని రైతులు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్నదాతలు, ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్ కావాలి. అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించట్లేదు?'' అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది. రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు ప్రతిపాదించింది.
ఈ కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని, అప్పటిదాకా శంభూ సరిహద్దుల్లో యథాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది.
సరిహద్దులోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.

## చంద్రుడిపై నీటి ఆనవాళ్లు ఉన్నాయి

### చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడి

ముందడుగు డెస్క్:
చంద్రుడిపైన చైనా నాలుగేళ్లుగా పరిశోధనలు చేస్తోంది. చాంగే-5 సాయంతో జాబిల్లి నుంచి భూమికి మట్టిని తీసుకువచ్చిన చైనా అందులో నీటి జాడ ఉన్నట్లు పేర్కొంది. తమ శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించినట్లు చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది. చంద్రుడిపై మట్టినమూనాల సేకరణ లక్ష్యంగా 2020లో చైనా చేపట్టిన చాంగే-5 ప్రయోగం విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రుడి ఉపరితలం నుంచి దాదాపు 2కిలోల మట్టి, రాళ్ల నమూనాలను తీసుకువచ్చింది.



అనంతరం వాటిపై బీజింగ్ నేషనల్ లేబొరేటరీ ఫర్ కండెన్స్‌డ్ మ్యాటర్ ఫిజిక్స్, సీఏఎస్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ పరిశోధకులు అధ్యయనం చేస్తున్నారు. ఆ నమూనాల్లో విస్తృత స్థాయిలో నీటి అణువులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారని సీఏఎస్ ఇటీవల పేర్కొంది. ఇందుకు సంబంధించిన పరిశోధన పత్రాన్ని ఓ జర్నల్‌లో ప్రచురించినట్లు పేర్కొంది.

## పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే
# కఠిన చర్యలు


(మొదటిపేజీ తరువాయి)

అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు-2024ను రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి సభలో ప్రవేశపెట్టగా.. ప్రతిపక్షాల వాకౌట్ మధ్య మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందింది. నీట్-యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్, అక్రమాల ఆరోపణలపై చెలరేగిన వివాదానికి బిహార్ కేంద్ర బిందువుగా ఉన్న నేపథ్యంలో పోటీ పరీక్షల్లో అక్రమాలను కట్టడి చేయడమే లక్ష్యంగా ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గమనార్హం. ఈ బిల్లు ప్రకారం.. ఆయా పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10లక్షల జరిమానాతో పాటు కఠినంగా శిక్షించనున్నారు.

## నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం

- టేకాఫ్ అవుతున్న సమయంలో కుప్పకూలింది
- 18 మంది మృతి, ప్రాణాలతో బయటపడ్డ పైలట్

ముందడుగు నేపాల్:
నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. టేకాఫ్ అవుతున్న సమయంలో ఓ విమానం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలో బుధవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందిన 9N-AME విమానం కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి పోఖార్‌కు బయల్దేరింది. విమానం రన్‌వేపై టేకాఫ్ అవుతున్న సమయంలో స్కిడ్ అయ్యి రన్‌వే అంచున ఉన్న పెన్సింగ్‌ను ఢీ కొట్టి కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 19 మంది సాంకేతిక సిబ్బంది ఉన్నట్లు నేషనల్ మీడియా తెలిపింది. అందులో 18 మంది ప్రాణాలు కోల్పోగా..



పైలట్ 37 ఏళ్ల మనీశ్ షక్య ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పైలట్‌ను వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇక ఇప్పటి వరకూ 13 మంది మృతదేహాలను వెలికితీశారు. ప్రమాదం అనంతరం విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## టిఫిన్ చేయడానికి డబ్బులు కావాలా..


(మొదటిపేజీ తరువాయి)

ప్రమాణస్వీకార సమయంలో రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని మంగళవారం గవర్నర్ ఆరోపించారు. అందుకుగాను వారు అసెంబ్లీ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నా, సభలో ఓటింగ్‌లో పాల్గొనాలన్నా రోజుకు రూ.500 జరిమానా చెల్లించాల్సిందిగా ఆదేశించారు. ఈ విషయంపై బుధవారం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తంచేశారు.
"నీట్ కుంభకోణంలో నేరస్థులకు జరిమానా విధించని గవర్నర్ అసెంబ్లీకి ఎన్నికైనవారికి మాత్రం జరిమానా విధిస్తారా? మీ దగ్గర డబ్బులు లేవా? టిఫిన్ చేయడానికి డబ్బులు కావాలంటే నన్ను అడగండి. నేను ఏర్పాటు చేస్తాను" అని మమత గవర్నర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు

# ఐఏఎస్ అకాడమీకి రిపోర్ట్ చేయని పూజా ఖేద్కర్

### ఆమె డాక్యుమెంట్లపై ఏక సభ్య కమిటీ ఏర్పాటు

ముందడుగు జాతీయం:
వివాదాస్పద ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్ పూజా ఖేద్కర్.. నకిలీ దివ్యాంగ, కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన కేసులో సస్పెన్షన్ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. అయితే ముసోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి అకాడమీలో జూలై 23వ తేదీ వరకు పూజా ఖేద్కర్ రిపోర్టు చేయాల్సి ఉంది. కానీ మంగళవారం ఆమె అకాడమీ వద్ద రిపోర్టు చేయలేదు. వివాదం తీవ్ర కావడంతో.. అకాడమీకి రావాలంటూ రీకాల్ చేశారు. ఆమె శిక్షణ కార్యక్రమాన్ని కూడా హోల్డ్‌లో పెట్టేశారు.
ముస్సోరిలోని ఎల్‌బీఎస్ఎన్ఏఏ శిక్షణ సంస్థలో సివిల్ సర్వెంట్స్‌కు శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే.
మహారాష్ట్ర అదనపు చీఫ్ సెక్రటరీ నితిన్ గాద్రే జూలై 16వ తేదీన పూజా ఖేద్కర్‌కు లేఖ రాశారు. గవర్నమెంట్ వద్ద ట్రైనింగ్ పీరియడ్‌ను రద్దు చేసినట్లు ఆ లేఖలో తెలిపారు. ఆ లేఖకు పూజా సమాధానం ఇవ్వలేదని, అలాగే అకాడమీకి కూడా రిపోర్టు చేయలేదని చెప్పారు. ప్రొబెషనరీ ఆఫీసర్ పూజాను రిలీవ్ చేయాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వాన్ని డీఓపీటీ శాఖ తన లేఖలో కోరింది. ఓబీసీతో పాటు పీడబ్ల్యూబీడీ కోటాను దుర్వినియోగం చేసినట్లు పూజా ఖేద్కర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఎక్కువ సార్లు పరీక్ష రాసేందుకు యూపీఎస్సీకి తప్పుడు సమాచారం ఇచ్చిన కేసులో ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు బుక్ చేశారు. ఖేద్కర్ కు చెందిన అన్ని డాక్యుమెంట్లను మళ్లీ పరిశీలించేందుకు ఏక సభ్య కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది.



ముందడుగు
గురువారం,
25-7-2024,
హైదరాబాద్

# మీ ఏరియాలో వీధి కుక్కలున్నాయా..


## జిహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చెయ్యండి



ముందడుగు హైదరాబాద్:
హైదరాబాద్ నగరంలో రోజురోజుకు వీధి కుక్కల దాడులు ప్రజలపై పెరుగుతుండటంతో జిహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. వీధి కుక్కల నియంత్రణపై దృష్టి సారించారు. వీధుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంటే టోల్ ఫ్రీ నంబర్లు 040-21111111, 040-23225397కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని జిహెచ్ఎంసీ ట్వీట్ చేసింది.

డాగ్ క్యాచింగ్ టీంలు నేరుగా వచ్చి వీధి కుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించి స్టెరిలైజేషన్ చేస్తాయని పేర్కొంది. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వీధికుక్కల దాడిలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. కొందరు చనిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో వీదికుక్కల బెడదను నివారించేందుకు GHMC ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అప్రమత్తమైన జీహెచ్ ఎంసీ వీధి కుక్కల స్టెరిలైజేషన్, కుక్కల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

# బండి మీద కూరగాయలు అమ్మే వ్యక్తిని దోచుకున్నారు



## ఢిల్లీ నగరంలో ఘటన

ముందడుగు న్యూఢిల్లీ:
కష్టపడి పని చేయలేక.. అడ్డదారులలో సంపాదించాలనే వారి సంఖ్య పెరిగిపోతుంది. ఇందులో భాగంగానే చాలామంది దోపిడీలకు, దొంగతనాలకు, మోసాలకు పాల్పడుతున్నారు. కష్టపడి పని చేసి సంపాదించిన వారు ఈ దోపిడీ దొంగల వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాజాగా ఇలాంటి సంఘటన ఢిల్లీ నగరంలో చోటుచేసుకుంది. ఢిల్లీ నగరంలోని బహజాన్పుర ప్రాంతంలో ఓ యువకుడు కూరగాయలను ఓ రిక్షా లాంటి వాహనంపై ఉల్లిగడ్డలు, ఉర్లగడ్డలు (ఆలు) లను అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. ఆ యువకుడు బండిని తోచుకుంటూ ఒక చోట కస్టమర్ కోసం వేచి చూస్తున్నాడు. అయితే అనుకోకుండా అతని వైపుగా ఇద్దరు యువకులు రోడ్డుపై ఆగి ఉన్న సదరు కూరగాయల అమ్మే వ్యక్తిని ఒక్కసారిగా చేతితో గట్టిగా మెడను అదిమి పట్టుకొని ఓ పక్కకు లాక్కెళ్ళాడు. దాంతో వెంటనే మరో వ్యక్తి కూడా అతనికి తోడై కూరగాయలు అమ్మే వ్యక్తిని కొట్టి అతడి దగ్గర ఉండే డబ్బులను లాకెళ్లారు.

# దేశంలో బిఎస్ఎన్ఎల్ నష్టాలు తగ్గాయి

## పార్లమెంట్‌కు వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

ముందడుగు జాతీయం:
దేశంలో ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ నష్టాలు తగ్గాయని కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎబిటా రూ.2164 కోట్లు కాగా.. నష్టాలు రూ.5371 కోట్లకు తగ్గినట్లు పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో సంస్థకు వచ్చిన నష్టం రూ.8161 కోట్లతో పోలిస్తే గణనీయంగా తగ్గింది. ఈ మేరకు కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఓ పార్లమెంట్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు బుధవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్రం తీసుకుంటున్న చర్యలు, ఇస్తున్న ప్యాకేజీల కారణంగా బీఎస్ఎన్ఎల్/ ఎంటీఎన్ఎల్ 2020-21 నుంచి ఆపరేటింగ్ ప్రాఫిట్స్ అందుకుంటున్నాయని మంత్రి చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో 4జీ




సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి బీఎస్ఎన్ఎల్ లక్ష 4జీ సైట్లను ఆర్డర్ చేసిందని, వీటిని సులువుగా 5జీకి అప్‌గ్రేడ్ చేయొచ్చన్నారు. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌ను పునరుద్ధరిచడానికి కేంద్రం అనేక చర్యలు చేపడుతోందని చెప్పారు. 2019లో రూ.69వేల కోట్లతో పునరుద్ధరణ ప్యాకేజీ కేంద్రం అందించిందని, 2022లో మరో రూ.1.64 లక్షల కోట్లు ప్యాకేజీ రూపంలో అందించిందని పేర్కొన్నారు. రూ.89 వేల కోట్ల విలువైన 4జీ/5జీ స్పెక్ట్రాన్ని 2023లో బీఎస్ఎన్ఎల్‌కు కేంద్రం కేటాయించిందని చెప్పారు.

# లగ్జరియస్ కంఫోర్ట్‌తో విడుదలైన ఆల్-న్యూ బిఎండబ్ల్యూ

ముందడుగు హైదరాబాద్:
బిఎండబ్ల్యూ ఇండియా ఆల్-న్యూ బిఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్‌బేస్‌ను విడుదల చేసింది. ఇండియాలోని బిఎండబ్ల్యూ డీలర్‌షిప్‌లలో మరియు www.bmw.inలో ఈ కారును బుక్ చేసుకోవచ్చు. సెప్టెంబర్ 2024 నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయి. ఈ బిఎండబ్ల్యూ 5 సిరీస్ బిఎండబ్ల్యూ బ్రాండ్ హృదయంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా, ఇది ప్రతిష్టాత్మక ఎగ్జిక్యూటివ్ సెడాన్ సెగ్మెంట్‌లో కొన్నేళ్లుగా మార్కెట్‌లో లీడర్‌గా ఉంది. మొదటి తరం 1972లో




ప్రారంభించినప్పటి నుంచి 5 సిరీస్‌లు దాదాపు 10 మిలియన్ యూనిట్లు అమ్ముడయ్యాయి. మిస్టర్ విక్రమ్ పవాహ్, ప్రెసిడెంట్,& సిఈఓ బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "మరింత ఎక్కువ సౌకర్యవంతమైన, మరింత డిజిటల్, మరింత డైనమిక్, ఆల్-న్యూ బిఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్‌బేస్ అసమానమైన స్థలం మరియు విలాసవంతమైన సౌకర్యాన్ని కలిగి ఉన్న ఆధునికత, ఉనికిని, స్పష్టతకు సంబంధించిన కొత్త వ్యక్తీకరణను అందిస్తుంది. ఇది అత్యుత్తమ టెక్నలాజికల్ నైపుణ్యం మరియు స్పోర్టి, సొగసైన డిజైన్ మరియు హాల్‌మార్క్ డ్రైవింగ్ ప్లెజర్‌తో కూడిన ప్రగతిశీల వైఖరిని సూచిస్తుంది అని వివరించారు.

# గణనీయ వృద్ధి సాధించిన జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా

ముందడుగు హైదరాబాద్:
భారతదేశపు మొదటి ప్యూర్-ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ ఎస్ యూవీ తమ జెడ్ ఎస్ ఈవీ ద్వారా తమ (న్యూ ఎనర్జీ వెహికిల్) ప్రయాణంలో గణనీయమైన మైలురాయిని జెఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సాధించింది. ఈ వాహనం అత్యధికంగా తమ నెలవారీ సేల్స్ ను నమోదు చేసింది. Q1 '2024తో పోల్చినప్పుడు Q2 '2024లో జెడ్ఎస్ ఈవీ సేల్స్ 95% పెరిగాయి, భారతదేశంలో ఈవీ బయ్యర్స్ లో పెరుగుతున్న ఆకర్షణను పెంచింది. ప్రధానంగా, ఎలక్ట్రిక్ వాహనాలు జూన్ లో కంపెనీ మొత్తం సేల్స్ లో 40% వరకు ఉండి ఎంజీ ఈవీలకు పెరుగుతున్న డిమాండ్ ను మరియు గొప్ప కస్టమర్ ఆమోదాన్ని మరియు సంతృప్తిని మరియు జెడ్ఎస్ ఈవీ




దిశగా మార్పును తెలియచేసింది. "మా ఎలక్ట్రిక్ వాహనం పోర్ట్ ఫోలియోను విస్తరించడంపై మా దృష్టి కేంద్రీకరణ సానుకూలమైన ఫలితాలను ఇస్తోంది. ఇది ఎంజీ ఈవీల శక్తివంతమైన సేల్స్ పనితీరు ద్వారా నిరూపించబడింది," అని సతీందర్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జెఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా అన్నారు. "మా మొత్తం సేల్స్ కి ఎన్ఈవీల గణనీయమైన తోడ్పాటు సుస్థిరమైన సంచారానికి మా కట్టుబాటును పునః శక్తివంతం చేస్తోంది అని ఆయన అన్నారు.

ముందడుగు
గురువారం, 25-7-2024, హైదరాబాద్

# యాక్ జగిత్యాల కో ఆర్డినేటర్ గా జీవన్ రెడ్డి




ముందడుగు జగిత్యాల:
యూత్ ఫర్ యాంటీ కరప్షన్ జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ గా కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి జీవన్ రెడ్డిని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి నియమించారు. సామాజిక కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్న జీవన్ రెడ్డికి జిల్లా బాధ్యతలు అప్పగించారు. త్వరలో పూర్తిస్థాయి జిల్లా కమిటీని నియమించాలని సూచించారు. అవినీతి రహిత సమాజం శాంతియుతంగా తనకు అప్పగించిన బాధ్యతలు నీతిగా, నిజాయితీగా పనిచేస్తానని జీవన్ రెడ్డి తెలిపారు.

# మినీ కూపర్ ఎస్ మరియు ఆల్-ఎలక్ట్రిక్ మినీ కంట్రీమ్యాన్ విడుదల




ముందడుగు హైదరాబాద్:
న్యూ మినీ ఫ్యామిలీ న్యూ మినీ కూపర్ S మరియు న్యూ ఆల్-ఎలక్ట్రిక్ మినీ కంట్రీమ్యాన్ విడుదలతో భారతదేశంలో నూతన నివాసాన్ని కనుగొంది. కార్లు పూర్తిగా బిల్ట్-అప్ యూనిట్లుగా అందుబాటులో ఉంటాయి మరియు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మినీ ఆథరైజ్డ్ డీలర్స్‌తో పాటు shop.mini.in లో కూడా బుక్ చేసుకోవచ్చు. సెప్టెంబరు 2024 నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయి. విక్రం పవా, ప్రెసిడెంట్, & సిఈఓ బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ మినీ తన స్వంత మూలాలు మరియు సంప్రదాయాలను విస్మరించకుండా ఆధునిక రోజు, సమయం మరియు సమయం కోసం ఎల్లప్పుడూ తనని తాను తిరిగి రాసి, మళ్లీ ఆవిష్కరించుకుంది. న్యూ మినీ కుటుంబం, స్వచ్ఛమైన డిజైన్, లీనమయ్యే వినియోగదారు అనుభవం, బాధ్యతాయుతమైన వైఖరి మరియు ఆకర్షణీయమైన సరళతతో డ్రైవింగ్ ఫన్‌ను న్యూ యుగంలోకి తీసుకువెళుతుంది.

మినీ's స్థిరమైన అభివృద్ధి మరియు న్యూ ట్రెండ్‌లను క్రమం తప్పకుండా సెట్ చేయగల దాని సామర్థ్యం ధృఢమైన ఫ్యాన్‌బేస్‌కు భారతదేశంలోని అర్బన్ టార్గెట్ సమూహాల కోసం రూపుదిద్దుకుంది.

# అత్యధిక పతకాలు సాధించిన దేశాలు

- ఒలింపిక్ క్రీడల్లో ఈ దేశాలకు ఎదురే లేదు
- భారత్ ఇప్పటివరకు సాధించింది చాలా తక్కువే

ముందడుగు ప్రత్యేకం:
ప్రపంచం మరో విశ్వక్రీడకు సిద్ధమవుతోంది. పతకాల సాధించాలనే తపనతో క్రీడాకారుల కసరత్తులు తుది అంకానికి చేరుకున్నాయి. ఫ్రాన్స్ పారిస్‌లో జరిగే 33వ సమ్మర్ ఒలింపిక్ గేమ్స్ 2024 జూలై 26 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సారి జరిగే పారిస్ ఒలింపిక్స్ కు పురుష, స్త్రీ అథ్లెట్లకు సమాన ప్రాతినిధ్యం ఉంటుంది అంటే సమాన సంఖ్యలో ఈవెంట్‌లు ఉంటాయి. అయితే, ఇప్పటివరకు ఒలింపిక్స్ చరిత్రలో అత్యధిక పతకాలు గెలుచుకున్న దేశాల జాబితా లో (విజువల్ క్యాపిటలిస్ట్) అమెరికా టాప్ లో ఉంది.



### 1. అమెరికా (యూఎస్ఏ)

ఒలింపిక్ చరిత్రలో అత్యధిక మెడల్స్ గెలుచుకున్న దేశం అమెరికా. అమెరికా సంయుక్త రాష్ట్రాలు (యూఎస్ఏ) ఇప్పటివరకు మొత్తం 2959 ఒలింపిక్ పతకాలు గెలుచుకుంది. ఇందులో 1175 బంగారు పతకాలు ఉన్నాయి. అలాగే, 951 వెండి పతకాలు, 833 కాంస్య పతకాలను గెలుచుకుంది.

### 2. సోవియట్ యూనియన్

సోవియట్ యూనియన్ మొత్తం 1204 ఒలింపిక్ మెడల్స్ గెలుచుకుంది. ఇందులో 473 గోల్డ్ మెడల్స్, 376 వెండి పతకాలు, 355 కాంస్య పతకాలు ఉన్నాయి.

### 3. జర్మనీ

ఒలింపిక్ చరిత్రలో అత్యధిక పతకాలు సాధించిన మూడో దేశం జర్మనీ. మొత్తం 922 ఒలింపిక్స్ మెడల్స్ సాధించింది. ఇందులో 305 బంగారు, 305 వెండి, 312 కాంస్య పతకాలు ఉన్నాయి.

### 4. గ్రేట్ బ్రిటన్

గ్రేట్ బ్రిటన్ మొత్తం 950 ఒలింపిక్ మెడల్స్ సాధించింది. ఇందులో 296 బంగారు, 323 వెండి, 331 కాంస్య పతకాలు ఉన్నాయి.

### 5. ఫ్రాన్స్

ఒలింపిక్స్ లో ఫ్రాన్స్ ఇప్పటివరకు 889 పతకాలు సాధించింది. ఇందులో 264 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి. అలాగే, 293 వెండి, 322 కాంస్య పతకాలు కూడా గెలుచుకుంది.

### 6. చైనా

ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన చైనా ఇప్పటివరకు 713 ఒలింపిక్ పతకాలు గెలుచుకుంది. ఇందులో 285 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి. 231 వెండి, 197 కాంస్య పతకాలు సాధించింది.

### భారత్

భారత్ ఇప్పటి వరకు మొత్తం 35 ఒలింపిక్ పతకాలను సాధించింది. ఇందులో 10 బంగారు పతకాలు ఉన్నాయి. అందులో భారత పురుషుల హాకీ జట్టు 8 గెలుచుకుంది.

# 14 ఏళ్లకే ఒలింపిక్స్ లో చోటు

## భారత్ స్విమ్మర్ గా బరిలోకి దిగుతున్న ధినిధి

ముందడుగు జాతీయం:
2024 పారిస్ ఒలింపిక్స్ లో భారత జట్టు నుంచి 117 మంది ఆటగాళ్లు పాల్గొంటున్నారు. ఈ ఒలింపిక్ జట్టులో అతి పిన్న వయస్కురాలైన ధినిధి దేశింగు ఒకటి. స్విమ్మర్ ధినిధి కేవలం 14 సంవత్సరాల వయస్సులో అతిపెద్ద క్రీడల వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించనుంది. యూనివర్సాలిటీ కోటా సహాయంతో ధీనిధికి పారిస్ వెళ్ళే అవకాశం వచ్చింది.



ఒకప్పుడు నీళ్లలో కాలు పెట్టాలంటే కూడా భయపడే ధినిధి పారిస్ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ధీనిధి కేవలం మూడు సంవత్సరాల వయస్సులో ఈత కొట్టడం మొదలు పెట్టింది. ఆ సమయంలో ధినిధికి మాట్లాడటం కూడా కష్టంగా ఉంది. దానివల్ల ఆమెలో ఆత్మవిశ్వాసం పెరగలేదు. ఈ కారణంగానే కుటుంబం ఎలాగైనా క్రీడల్లో చేర్చాలని నిర్ణయించుకుంది. ధినిధికి మొదట్లో నీటిలోకి వెళ్లడం ఇష్ట పడలేదు. జాతీయ క్రీడల్లో ధీనిధి ఏడు బంగారు పతకాలు సాధించి, ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలుగా రికార్డ్ సృష్టించింది. 200 మీటర్ల ఫ్రీస్టైల్ లో జాతీయ రికార్డు నెలకొల్పింది. గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో కూడా పాల్గొంది. ఆమె పారిస్ ఒలింపిక్స్‌లో 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో కూడా పాల్గొంటుంది.

ముందడుగు
గురువారం, 25-7-2024, హైదరాబాద్



# డబుల్ ఇస్మార్ట్‌కు డబ్బింగ్ పూర్తి

రామ్ పోతినేని కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఆగస్ట్ 15న విడుదలకానుంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ అగ్ర నటుడు సంజయ్‌దత్ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఆయన ఫుల్‌లెంగ్త్ రోల్‌ని పోషిస్తున్నారని, హిందీ వెర్షన్‌కు ఆయన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారని చిత్రబృందం పేర్కొంది. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: శ్యామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, రచన-దర్శకత్వం: పూరి జగన్నాథ్.

# కథ అస్సలు చెప్పకూడదు!

స్వీయ దర్శకత్వంలో ధనుష్ నటిస్తున్న 'రాయన్' చిత్రం ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకురానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నది. ఈ చిత్రంలో హీరో సందీప్‌కిషన్ కీలక పాత్రను పోషించారు. బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సందీప్‌కిషన్ మాట్లాడుతూ 'ఈ కథ గురించి అస్సలు చెప్పకూడదు (నవ్వుతూ). స్క్రీన్‌పై చూస్తేనే బాగుంటుంది. ఓ నటుడికి చాలా అరుదుగా ఈ తరహా క్యారెక్టర్స్ దొరుకుతుంటాయి. నా క్యారెక్టర్‌లో సీరియస్, ఎమోషనల్ యాంగిల్‌తో పాటు యాక్షన్ కూడా ఉంటుంది. 'రాయన్' అద్భుతమైన భావోద్వేగాలు కలబోసిన కుటుంబ కథ' అన్నారు. సినిమా షూటింగ్ తొంభై రోజుల పాటు జరిగితే అందులో 75రోజులు తాను షూట్‌లో పాల్గొన్నానని, యాక్షన్ సీన్‌లో గాయపడ్డానని సందీప్‌కిషన్ తెలిపారు. ఈ సినిమాలో ఫైట్స్ అన్నీ యూనిక్‌గా ఉంటాయని, ప్రతీ ఫైట్ వెనక ఓ స్టోరీ ఉంటుందన్నారు. తన



తదుపరి సినిమా వివరాల గురించి చెబుతూ "భైరవకోస' చిత్రానికి తప్పకుండా సీక్వెల్ చేస్తాను. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నా 30వ సినిమా చేస్తున్నా. సైన్స్‌ఫిక్షన్ 'మాయావన్' సూపర్‌హీరో కథ. ప్రస్తుతం షూటింగ్ జరుగుతున్నది' అన్నారు.



# విజయ్‌ని చూసి భయపడ్డా!

వెండితెరపై హిట్‌పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు అగ్ర తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న. వీరిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీకి యువత ఫిదా అవుతుంటారు. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో ఈ జంట కలిసి నటించిన విషయం తెలిసిందే. విజయ్ దేవరకొండ కుటుంబంతో రష్మిక సన్నిహితంగా ఉంటుంది. దాంతో వారిద్దరు ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలను విజయ్, రష్మిక అనేక సందర్భాల్లో ఖండించారు. తమ మధ్య ఎలాంటి రిలేషన్ లేదని, ఇద్దరం బెస్ట్‌ఫ్రెండ్స్ మాత్రమే అని చెప్పారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'గీత గోవిందం' సినిమా షూటింగ్ రోజులను గుర్తుచేసుకుంది రష్మిక. విజయ్‌తో కలిసి నటించేందుకు తొలుత కాస్త భయపడ్డానని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'కొత్త వ్యక్తులతో నేను అంత త్వరగా కలిసిపోలేను. వారితో మాట్లాడాలంటే ఇబ్బందిగా అనిపిస్తుంది. అందుకే 'గీత గోవిందం' సెట్‌లో తొలిసారి విజయ్‌తో కలిసి నటించేందుకు భయపడ్డా. అతని వ్యక్తిత్వం తెలిసే కొద్ది మంచి ఫ్రెండ్స్‌గా మారిపోయాం. విజయ్ చాలా కూల్‌గా ఉంటాడు. ఆయన సెట్‌లో ఉంటే అందరిలో పాజిటివ్ ఎనర్జీని నింపుతాడు' అని చెప్పింది.